# 12th World Hindi Conference, Nadi, Fiji (February 15-17, 2023)

February 17, 2023

---

## 12వ ప్రపంచ హిందీ సదస్సు, నాడీ, ఫిజీ (ఫిబ్రవరి 15-17, 2023)

ఫిబ్రవరి 17, 2023

12వ ప్రపంచ హిందీ సదస్సు 2023 ఫిబ్రవరి 15-17 మధ్య ఫిజీలోని నాడీలో నిర్వహించబడింది. ఫిజీ ప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా దీన్ని నిర్వహించారు.

విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్; హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ కుమార్ మిశ్రా; పార్లమెంటు సభ్యులు; సీనియర్ అధికారులతో కూడిన భారతీయ బృందానికి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ సారథ్యం వహించారు.

ఫిజీ ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయి నేతలు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఫిజీ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ రాటు విలియమ్ కటోనివెరె; ప్రధాని గౌరవనీయ శ్రీ సితివెని రబుకా; మొత్తం ముగ్గురు డిప్యుటీ ప్రధానులు.. అంటే గౌరవనీయ శ్రీ బిమన్ ప్రసాద్, గౌరవనీయ శ్రీ మనోవా కామికెమికా, గౌరవనీయ శ్రీ విలియమ్ గెవోకా; విద్యా శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ అసెరి రాడ్రోడ్రో; మల్టీ-ఎథ్నిక్ వ్యవహారాలు మరియు చక్కెర శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ చరణ్ జీత్ సింగ్; ఉపాధి, ఉత్పాదకత మరియు పారిశ్రామిక సంబంధాల శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ అగ్ని దేవ్ సింగ్; ఇతర సీనియర్ ప్రభుత్వాధికారులు వీరిలో ఉన్నారు.

అధ్యక్షుడు రాటో విలియమ్ కటోనివెరె మరియు ఈఏఎం సంయుక్తంగా 2023 ఫిబ్రవరి 15న సదస్సును ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా ఫిజీ ప్రభుత్వం స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ప్రత్యేక సమరిక మరియు అయిదు ఇతర ప్రచురణలను ఈ సందర్భంగా విడుదల చేశారు.

“హిందీ: సంప్రదాయ విజ్ఞానం నుంచి కృత్రిమ మేధ వరకూ” అనేది ఈ సదస్సు ప్రధాన అంశం. దీనిపై ప్లీనరీ సెషన్‌లో చర్చించారు. ఇతరత్రా పది వివిధ అంశాలపై విద్యాసంబంధ సెషన్లు జరిగాయి:

1. గిర్మిటియా దేశాల్లో హిందీ
2. ఫిజీ మరియు పసిఫిక్ ప్రాంతంలో హిందీ
3. 21వ శతాబ్దంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు హిందీ
4. హిందీపై మీడియా మరియు ప్రపంచ దృష్టికోణం
5. అంతర్జాతీయ దృష్టికోణంలో భారత వైజ్ఞానిక సంప్రదాయం మరియు హిందీ
6. భాషాపరమైన సమన్వయం మరియు హిందీ అనువాదం
7. హిందీ సినిమాలో వివిధ రూపాలు: అంతర్జాతీయ పరిస్థితులు
8. ప్రపంచ మార్కెట్ మరియు హిందీ
9. మారుతున్న పరిస్థితుల్లో ప్రవాసీ హిందీ సాహిత్యం
10. భారత్‌లో మరియు విదేశాల్లో హిందీ బోధన: సవాళ్లు మరియు పరిష్కార మార్గాలు

31 పైగా దేశాల నుంచి సుమారు 1,000 మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. వీరిలో 500 మంది భారత్ నుంచి మరియు 300 వందల మంది ఫిజీ నుంచి ఉన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన పండితులు, నిపుణులు సదస్సులో వివిధ అంశాలపై లోతుగా చర్చలు జరిపారు. ఈ సదస్సు సందర్భంగా పలు పుస్తకాలు మరియు పీరియాడికల్స్ కూడా ఆవిష్కరించబడ్డాయి.

సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్‌పర్సన్ కూడా అయిన ఎంవోఎస్ గౌరవనీయ శ్రీ వి. మురళీధరన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా సదస్సుపై ప్రత్యేక ప్రకటన చేశారు.

హిందీ భాషకు ప్రాచుర్యం కల్పించడంలో సేవలు అందిస్తున్నందుకు గాను భారత్ నుంచి మొత్తం 12 మంది హిందీ పండితులు మరియు విదేశాల నుంచి 19 మంది పండితులు, అలాగే భారత్ మరియు విదేశాల నుంచి చెరి 2 సంస్థలు సదస్సులో సన్మానానికి ఎంపిక చేయబడ్డాయి. వీటిలో భారత్ నుంచి మరియు విదేశాల నుంచి చెరి 13 మంది హిందీ పండితులకు (ఒకో కేటగిరీలో చెరి రెండు సంస్థలు కలిపి) ముగింపు కార్యక్రమంలో వ్యక్తిగతంగా సన్మానం జరపబడింది. వ్యక్తిగతంగా సన్మానం అందుకోలేకపోయిన మిగతా పండితులను ఆయా దేశాల్లోని ఎంబసీలు / హై కమిషన్‌ల ద్వారా లేదా ఢిల్లీలో సన్మానం నిర్వహించబడుతుంది.

ముగింపు కార్యక్రమంలో ఫిజీ డిప్యుటీ ప్రధాని గౌరవనీయ శ్రీ బిమన్ ప్రసాద్ హిందీలో ప్రసంగించడం ప్రత్యేక ఆకర్షణల్లో ఒకటిగా నిల్చింది. ఫిజీ పార్లమెంటులో హిందీలో ప్రసంగించడానికి అనుమతించడంతో పాటు హిందీ భాషను ప్రోత్సహించేందుకు ఫిజీ తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రస్తావించారు.

దక్షిణ మరియు ఈశాన్య భారతదేశానికి చెందిన వారిని కూడా సన్మానించడం ద్వారా సదస్సులో ఆయా ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వబడింది.

సదస్సు సందర్భంగా ఐసీసీఆర్ మరియు ఫిజీ ప్రభుత్వం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది.

సదస్సు సందర్భంగా ఫిజీలోని గిర్మిటియాల గాథ గురించి ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబడింది.

**నాడీ, ఫిజీ**

**ఫిబ్రవరి 17, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.